ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 12 మే , 2026 | పేజీలు : 07

## బుద్ధవనానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొస్తాం



ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.కుటుంబ సమేతంగా బుద్ధవనాన్ని సందర్శించిన ఆయన బుద్ధచరిత వనంలో పుష్పాంజలి ఘటించి, మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. మరో తిరుపతిలా దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో అంతర్జాతీయ స్థాయి అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు.స్వదేశీ దర్శన్ పథకం కింద బుద్ధవనం పరిసరాల అభివృద్ధికి రూ.500 కోట్ల ప్రతిపాదనలు కేంద్రానికి పంపినట్లు వెల్లడించారు.నాగార్జునసాగర్‌లోని చాకలి గట్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు హౌస్‌బోట్లు, 20 30 మంది ప్రయాణించే ఆధునిక బోట్లను త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. బుద్ధవనాన్ని దేశంలోనే ప్రముఖ డెస్టినేషన్ వెడ్డింగ్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసరెడ్డి, విజయవిహార్ మేనేజర్ కిరణ్, వీరారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ విప్, శాసనసభ్యులు వేముల వీరేశం



ప్రజాపక్షం/నల్లగొండ(కట్టంగూర్): విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవం సందర్భంగా సోమవారం ఆయన కట్టంగూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40.50 లక్షల రూపాయల పీఎంశ్రీ పాఠశాల నిధుల ద్వారా నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను,ల్యాబ్‌ను ప్రారంభించారు.అలాగే కేజీబీవీ పాఠశాలలో 38.50 లక్షల రూపాయలతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్,సెప్టిక్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్ వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో దేశంలోనే గొప్ప మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు,తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని,ఒకే ప్రాంగణంలో 1650 మంది విద్యార్థులు చదివేలా అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా విద్య మాత్రమే శాశ్వతంగా ఉంటుందని, విద్యార్థులు చదువుతో పాటు తమ ప్రతిభను పెంపొందించుకోవాలని అన్నారు.ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో జిల్లా 98.47 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో పదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి,తహసీల్దార్ పుష్పలత,ఎంఈఓ అంజయ్య, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ ,ఏఈ వెంకట నరసయ్య, సర్పంచ్ శ్యామల శేఖర్,మాజీ జెడ్పిటిసి మాదా యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



ప్రజాపక్షం/మోటకొండూర్ : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండలం దిలావర్ పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ దశలల్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పూర్తి అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్‌లలో బిల్లులు పడుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేంద్రప్రసాద్, ఎంపిడిఓ ఇందిర, ఎంఆర్ఐ ఆసిఫ్, హౌజింగ్ ఎఈ, సర్పంచ్ గోలను అంజయ్య, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట : ప్రజలకు ఉత్తమమైన పోలీసు సేవలు అందించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ సూచించారు. సూర్యాపేట జిల్లా పరిధిలో 11 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బదిలీ ఉత్తర్వులను వారికి అందజేసి ఆయన మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.

**బదిలీ అయిన అధికారులు వీరే...**

ఎం. నవీన్ కుమార్ అనంతగిరి నుండి మేళ్ళచెరువుకు, పి. పరమేష్ మేళ్ళచెరువు నుండి మల్లారెడ్డిగూడెం (చింతలపాలెం), ఎన్. సందీప్ రెడ్డి మల్లారెడ్డిగూడెం నుండి సూర్యాపేట టౌన్ 1, బి. ప్రవీణ్ కుమార్ మునగాల నుండి మట్టంపల్లి, పి. బాబు మట్టంపల్లి నుండి నల్గొండ జిల్లాకు, ఏ. సైదిరెడ్డి మిర్యాలగూడ 1 టౌన్ నుండి నేరేడుచర్లకు, ఏ. రవీందర్ నాయక్ నేరేడుచర్ల నుండి సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయానికి, బి. శ్రీకాంత్ గౌడ్ ఆత్మకూర్(ఎస్) నుండి గరిడేపల్లికి, సి.హెచ్. నరేష్ గరిడేపల్లి నుండి హుజూర్‌నగర్, బి. మోహన్‌బాబు హుజూర్‌నగర్ నుండి సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయానికి, బి. హనుమాన్ కోదాడ టౌన్ నుండి హుజూర్‌నగర్‌కు బదిలీ అయ్యారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా ఆయన సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 71 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా పరిషత్ సిఈఓ శిరీష, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, హౌసింగ్ పిడి సిద్ధార్థ, డిపిఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డులో మంటలు చెలరేగకుండా చూడాలి

### రిసోర్స్ పార్క్ ,డంపింగ్ యార్డును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : వేసవి తీవ్రత దృష్ట్యా డంపింగ్ యార్డులో ఎట్టి పరిస్థితుల్లోనూ మంటలు, పొగలు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర ఆదేశించారు.సోమవారం నల్లగొండ పట్టణ పరిధిలోని చందనపల్లిలో గల రిసోర్స్ పార్క్ డంపింగ్ యార్డు ను కమిషనర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈసందర్భంగా డంపింగ్ యార్డులో కొనసాగుతున్న బయోమైనింగ్ పనులు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, పొగ నియంత్రణ పరిస్థితులను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్, అసిస్టెంట్ ఇంజనీర్ అసీమ్ బాబా, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రదీప్ రెడ్డి,డంపింగ్ యార్డు ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శశిధర్ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా డంపింగ్ యార్డులో మంటలు, పొగలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మంటలు చెలరేగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా నిరంతరం నీటిని చల్లి పొగలు, మంటలను పూర్తిస్థాయిలో అదుపులో ఉంచాలని ఆదేశించారు.అలాగే ఇటీవల త్రవ్వించిన కొత్త బోర్‌వెల్‌కు తక్షణమే మోటార్ ఏర్పాటు చేసి,అక్కడి నుంచి నీటిని తీసుకుని డంపింగ్ యార్డులో వినియోగించాలనీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్‌లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బయోమైనింగ్ ఏజెన్సీ ప్రతినిధులు,మున్సిపల్ ఇంజనీరింగ్,శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## యూనియన్ బలోపేతానికి కృషి



ప్రజాపక్షం/నకిరేకల్ : టియుడబ్ల్యూజే యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడిటేషన్‌తో పాటు,హెల్త్ కార్డులు, ఇంటి స్థలం,ఇండ్లు మంజూరు చేయడం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వారం రోజుల్లోగా సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని కోరారు. త్వరలోనే జిల్లా కమిటీ సమావేశాన్నినిర్వహించడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు.సభ్యత్వం పుస్తకాలను బాధ్యులకు అప్పగించారు. నాయకులు పులిమామిడి మహేందర్ రెడ్డి, బయన్న,నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు సతీష్,గౌరవాధ్యక్షులురేపాల సతీష్,గౌరవసలహాదారులు శ్రీధర్,సుద్దాల వంశీకృష్ణ నాయకులు జే పరమేష్,మాచర్ల రాము,బెల్లి శంకర్,మోహన్,గడగోజు రవీంద్రాచారి,బెల్లి సాయి,గోపి,నాగార్జున రెడ్డి, వెంకట్,మాచర్ల రాజు,కే నాగరాజు,బంటు రమేష్,చందా రాంమూర్తి,యాకూబ్ పాల్గొన్నారు.



## ప్రజలకు త్వరితగతిన న్యాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా వారి సమస్యలను అలస్యం చేయకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌డే సందర్భంగా బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కబ్జాదారులపై చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపాలిటి పరిధిలో 32వ వార్డులో మున్సిపల్ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాకొట్టును తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని టిపిసిఎ అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్‌యాదవ్ ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ప్రధాన రహదారికి అనుకుని లక్షల విలువ చేసే మున్సిపల్ స్థలంలో పట్టపగలే కబ్జా చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకుడే కబ్జా చేశారని ఈ అంశంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలన్నారు. తక్షణమే అధికారులు కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్‌కు పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికీ నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాదాల ఉపేందర్, పొడుగు హుస్సేన్, కుదరవెల్లి బసవయ్య, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా పథకాలను విద్యార్థులు సద్వినియోగం

**ప్రజాపక్షం/కోదాడ:** పభుత్వ విద్యా పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేనికుసుమ వెంకటరత్నంబాబు అన్నారు. సోమవారం కెఆర్‌ఆర్‌ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కళాశాలలో విద్యతో పాటు సాంస్కృతిక సామాజిక సాహిత్య రంగాలలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచిపేరు తీసుకరావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఉదయశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి, రమేష్‌శర్మ, వెంకన్న, రామరాజు, రవికిరణ్, మమత, డిఎస్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## లంబాడీలను ఎస్‌టిలుగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే



**ప్రజాపక్షం/చివ్వెంల :** లంబాడీలను ఎస్‌టిలుగా మార్చిన ఘనత కాంగ్రెస్ దేనని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం చివ్వెంల మండలం మొగ్గయ్యగూడెం గ్రామ సర్పంచ్ ధరావత్ కృష్ణ, ఉపసర్పంచ్ బానోతు రాజులతోపాటు వార్డు సభ్యులు, గాయం ఉదయశ్రీ, చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చివ్వెంల మండలం మొగ్గయ్యగూడెం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పాత కొత్త తేడా లేకుండా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, నాయకులు మహేష్, మహేందర్ రాజు, సాయి, అఖిల్, మన్సూర్, మాధవరావు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకోవడం మంచి ఆలోచన



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తోటి సిబ్బంది కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటూ ముందుకు రావటం మంచి ఆలోచన అని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అభినందించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు విభాగం నందు కానిస్టేబుల్‌గా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో అకాలంగా మరణించిన కానిస్టేబుల్ సైదులు కుటుంబానికి తోటి ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది అండగా నిలిచి స్వచ్ఛందంగా సేకరించిన రూ.3లక్షల చెక్కును జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సైదులు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అకాలంగా రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. ద్విచక్ర వాహనాలపై దూర ప్రయాణాలు చేయవద్దన్నారు. అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సంక్షేమం ఆర్ఎస్ఐ సాయిరాం, స్పెషల్ పార్టీ ఆర్ఎస్ఐ అశోక్, పోలీసు సంఘం అధ్యక్షుడు ఎస్ఐ రామచందర్ గౌడ్, ఆర్మ్‌డ్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని చెట్లముకుందాపురం గ్రామంలో బొడ్రాయి, ధ్వజస్తంబం, శీతల మాత కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 9 నుంచి 13 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా, మూడవ రోజైన సోమవారం గ్రామంలో అధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రాయప్రోలు శ్రీరాములయ్య శర్మ నేతృత్వంలోని 15 మంది అర్చక బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శీతల మాత కనకదుర్గమ్మ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించేందుకు బండిపాట నిర్వహించారు. ఈ పోటీలో మోదాల గోపయ్య కుమారులు నగేష్, సతీష్‌లు రూ.65వేలకు బండిపాటను దక్కించుకున్నారు. అనంతరం తమ ట్రాక్టర్‌లో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా 1008 మంది మహిళలు జలబిందెలతో మంగళవాయిద్యాల నడుమ మామిడి తోరణాలు కట్టి గ్రామ దేవతల విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులతోపాటు మోదాల వెంకటేశ్వర్లు, నాగరాజు, చల్లా శ్రీను, గోపి, హరీష్, వెంకటయ్య, సింగం వెంకన్న, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలను రక్షించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమారుడు సాయి భగీరథ్ 17 సంవత్సరాల మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి ఫోక్సో చట్టం కింద పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైయి 48 గంటలు గడిచిన ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని ఈ పరిస్థితిలో చూస్తుంటే రాష్ట్రంలో ఆడ పిల్లలకు రక్షణ ఉందా అనే అనుమానం కలుగుతుందని మాజీ సర్పంచ్ సలీమా రంజాన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవస్థాన మాజీ చైర్మన్ గండు సైదులు, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గువ్వల వీరన్న, మండల నాయకులు షేక్ అలీతో కలిసి మాజీ సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సురభి కుషేల్, కీర్తి వీరబాబు, శివప్రసాద్, సతీష్, సైదులు పాల్గొన్నారు.



## విరామకాల సద్వినియోగానికే సమ్మర్ క్యాంపు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యార్థులకు విద్యా సంవత్సరం ముగిసిన అనంతరం లభించే విరామ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసిందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని పిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును ఎంఈవో భూక్య సైదానాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్, కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లు మున్నీబేగం, పాశం శేఖర్, కామళ్ల రాజు పాల్గొన్నారు.



## దారి కల్పించి పునఃప్రారంభించాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని నర్సయ్యగూడెంలో ప్రభుత్వ పాఠశాలకు దారి కల్పించి పాఠశాలను పునఃప్రారంభించాలని కోరుతూ యుఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఉదయసింహారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలకు సరైన దారి లేకపోవడంతో పాఠశాల మూతపడిందన్నారు. పాఠశాల మూతపడటంతో అక్కడి చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత దారి ఏర్పాటు చేసి పాఠశాలను పునఃప్రారంభించాలన్నారు.



## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల తహశీల్దార్ శ్రీకాంత్ కోరారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బడిబాట, జనగణన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్నతో కలిసి ఆయన ప్రారంభించారు. 5 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని స్థానిక పాఠశాలలో చేర్పించాలని అన్నారు. అలాగే నేటి నుంచి మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి వచ్చి జనగణన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నీరజ, ఉపాధ్యాయులు వెంకన్న, వేమారెడ్డి, సృజన, సైదులు, ఎఎన్ఎం సైదిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మర్రి లతీఫ్, తవిటి సైదులు, ముధావత్ తనేష్ పాల్గొన్నారు.


## రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలని సూర్యాపేట మెడికల్ సూపరింటిండెంట్ ఇంచార్జి శ్రీకాంత్ బట్టు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా జాయింట్ జనరల్ సెక్రటరీ రాజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌కు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతన్నారు. అత్యవసర సమయాల్లో రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం జనార్ధన్, ఉపేందర్, బ్లడ్ బ్లాంక్ ఇంచార్జి డాక్టర్ ఎడ్వర్డ్, డిప్యూటి నర్సింగ్ సూపరింటెండెంట్ రేణుక భాయ్, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ట్రెజరర్ గాజుల నరేష్, జిల్లా అధ్యక్షులు రమావత్ కొండల్, నాగలక్ష్మి, సుజిత్, శ్రీకాంత్, సునీల్ పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** యువత స్వయం కృషితో ఎదగాలని వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ ఫుడ్ కోర్టును వారు ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాస్, నాయకులు అంజద్‌అలీ, గునగంటి హేమ సతీష్, కక్కిరేణి శ్రీనివాస్, అబ్దుల్ రహీం, ధరావత్ వీరన్న నాయక్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, కొనతం రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 35 దరఖాస్తులను ఆర్డీవో స్వీకరించారు. రెవిన్యూ సమస్యలు ప్రధానంగా భూ సమస్యలు, లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యలపై పలువురు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కుమారుడిని అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** లైంగిక వేధింపులకు పాల్పడిన బండి సంజయ్‌కుమారుడు సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిసిసిబి మాజీ డైరెక్టర్, 3వ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్ల మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. లైంగిక వేధింపులకు పాల్పడిన సాయి భగీరథ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదై 48 గంటలు కావాస్తున్నా అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, నాయకులు చెన్నబోయిన సైదులు, చందమల్ల జయబాబు, ఇంజమూరి రాములు, పిచ్చిరెడ్డి, సుదర్శన్, శేఖర్, శ్రీను, నాగరాజు, నాగార్జున, శ్రీను, ఉపేందర్ పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం డివిజన్‌స్థాయి పోలీసు ప్రజావాణి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిఎస్‌పి ప్రసన్న కుమార్ తెలిపారు. సోమవారం సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు పోలీసు ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి బరోసా కల్పించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల చేయూత

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కిన్నెర మైసయ్య కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మైసయ్య 5వ రోజు కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గోకాని ఇందిరమ్మ (మల్లికార్జున్) మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. రామినేని కృష్ణయ్య, హిమాకర్ రెడ్డి, పుట్టల శ్రవణ్ కుమార్, గంగారపు శేఖర్ పాల్గొన్నారు.

## పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఇల్లులేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని రామ్లతండ గ్రామంలో లబ్ధిదారులు వాంకుడోతు సంధ్య సంతోష్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోతు హాథిరామ్, ఉపసర్పంచ్ జాటోత్ శంకర్, నాయకులు వాంకుడోతు కిట్టు, జాటోతు జామనాయక్, అంజద్‌అలీ, ధరావత్ వీరన్న నాయక్, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతల భారీ విరాళాలు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని తాళ్లమల్కాపురం గ్రామం ఆద్యాత్మిక చైతన్యానికి వేధికవుతుంది. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు భక్తుల సహకారంతో శరవేగంగా సాగుతున్నాయి. స్వామి వారి మందిర నిర్మాణం కోసం గ్రామస్తుల ముఖ్యంగా గౌడ కులస్తులు చూపుతున్న ఉదారత పట్ల సర్వత్ర ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. భక్తితత్పరతతో తమ సంపాదనలో కొంత భాగాన్ని దైవ కార్యానికి కేటాయిస్తూ దాతలు విరాళాలు వెల్లువ కురిపిస్తున్నారు. అక్షరాల లక్షకు పైగా విరాళం అందజేసిన దాతలు ఈ నిర్మాణ క్రతువులో భాగంగా సోమవారం పలువురు దాతలు తమ ఆర్థిక సహకారాన్ని ఆలయ కమిటికి సమర్పించారు. యమగాని కనకయ్య సాయమ్మ దంపతులతో పాటు వారి కుమారులు సతీష్‌హిందు, వెంకటేష్‌ప్రసన్న లు కలిసి లక్ష రూపాయల విరాళం అందజేశారు. పెండెం వెంకయ్య రామాంజమ్మ దంపతులు వారి కుమారులు రాంబాబు‌శ్రీలత, నాగరాజు సరిత లు లక్ష రూపాయల విరాళం అందజేశారు. అంతే కాకుండా చాలమంది దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని విరాళాలు సేకరించి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన




**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా వారోత్సవాల మొదటి రోజున నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపిడివో సోమ సుందర్ రెడ్డి, ఎంఈవో బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్, యారవ లక్ష్మి, మత్స్యశాఖ అధ్యక్షులు యామిని వీరయ్య, ఉపాధ్యాయులు సైదులు, జానకిరాములు, నాగమణి, యాదగిరి, బాలు, జానయ్య, బికోజి, నగేష్, సరస్వతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేళ్లచెరువు శివాలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపూజ నిర్వహించారు. పాత కాలమున గణపతి పూజ, పుణ్యావహచనం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రమనార్చన, మహాలింగర్చాన, పుష్పర్చన పూజలను నీరాజనం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అనంతరం మేళ్లచెరువు గ్రామ వ్యాస్తవ్యులు పల్లె నాగిరెడ్డి ధర్మపత్ని వెంకటరావమ్మ, ఒక శివ భక్తుడు అన్నదాన వితరణ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజేందరెడ్డి, ఆలయ నిర్వాహణాధికారి నాగేళ్ల శంభిరెడ్డి, మాజీ ఉత్సవ కమిటి చైర్మన్ పెండ్లి లచ్చయ్య, భూస రామారావు, ఆలయ ప్రధాన పూజారులు కొంకపాక శివ, విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, ఆలయ సిబ్బంది, కొండారెడ్డి, నర్సింహారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను కాపాడాలని ఆర్‌డిఒకు వినతి

**ప్రజాపక్షం/మునగాల:** ప్రభుత్వ భూములను కాపాడాలని మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ సోమవారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో గతంలో లబ్ధిదారులకు కేటాయించిన భూమిలో గతంలో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మిగిలిన ఖాళీ స్థలాన్ని అక్రమించుకుని అన్యాక్రంతానికి పాల్పడుతున్నారని, కావున ఆ భూమిని సర్వే చేయించి హద్దు రాళ్లు ఏర్పాటు చేసి కాపాడాలని, రాబోయే రోజుల్లో అర్హులైన వారికి, కనీసం ఇళ్ల స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉపయోగించాలని కోరారు. ఈ విషయమై పలుమార్లు మునగాల తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అలసత్వం వీడి, త్వరితగతిన సమస్యను పరిష్కరించకపోతే తహసిల్దార్ కార్యాలయం ముందు దీక్షా చేస్తానని అన్నారు.

## సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా రామాంజీగౌడ్



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫక్షరం అధ్యక్షులు కాయితి అశాదీప్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర బారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా గుండు రామాంజీగౌడ్‌ను రాయినిగూడెం సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నియమించబడిన, సహకరించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, సూర్యాపేట జిల్లా ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా విద్యా వారోత్సవాలు





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా మే 17 వరకు చేపట్టిన విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం వారు కరపత్రాలను, బ్యానర్‌ను విడుదల చేసి విద్యా వారోత్సవాల వేడుకలను ప్రారంభించారు. అలాగే సౌరవ్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైద్రాబాద్ వారితో కళాశాల ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా కళాశాల విద్యార్థులకు అగ్రి, సర్వే, పిక్సివింగ్ అంశాలలో డ్రోన్స్ ఆపరేటర్స్ గా ట్రైనింగ్ ఇవ్వడం, డ్రోన్ ఆపరేటర్ ఉద్యోగం కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం వైస్ ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ సునంద, ఐక్య సి కోఆర్డినేటర్ ప్రియాంక, బి.శ్రీనివాస్, ఎల్.బాలరాజు, డాక్టర్ నగేష్, నాగార్జున, వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, మాలతి మట్టయ్య, ప్రవీణ్, యోగి, రాధా, స్రవంతి, సైదానాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవి జాతర

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల పరిధిలోని చిల్లేపల్లి గ్రామ శివారులో ఉన్న మూసి నది ఒడ్డున గల గంగాదేవి జాతరను సోమవారం సాంప్రదాయ సిద్దంగా భక్తిశ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుండి యాదవులు పసుపు కుంకుమలతో అలంకరించిన మంద గంపులను నెత్తిని పెట్టుకొగా, కుల పెద్ద రాసి బోనం ఎత్తుకుని జాతరను ప్రారంభించారు. మొదట పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు మూసి నదిలో పవిత్ర స్నానాలు చేసి మూసి నదిలోని గంగాదేవికి పసుపుకుంకుమలతో కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. మేకలు, గొర్రెలతో గుడిచుట్టు ప్రదీక్షణలు చేసి ఆరాధ్యదైవమైన గంగమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.





## ఫీజులను కట్టడి చేయండి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అడ్మిషన్ ప్రారంభం రోజే 60శాతం ఫీజులు కట్టాలని కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులను, తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నాయని వెంటనే వాటికి అడ్డుకట్ట వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసి మాట్లాడారు. ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ విద్యా సంస్థలు పనిచేస్తున్నాయని, ఇంటర్మీడియట్ గ్రూపులకే వేర్వేరు పేర్లు పెడుతూ స్టార్ గ్రూప్ అని, 120 గ్రూప్, సూపర్ 60 అని, స్పార్క్ గ్రూప్, అడ్వాన్స్ గ్రూప్ అని వివిధ పేర్లతో మభ్య పెడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నాయని అన్నారు.

## మహాయాగం ఆహ్వాన పత్రిక



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఈనెల 20 నుంచి 24వరకు ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించే అష్టోత్తర శతకుండాత్మక శ్రీ సుదర్శన సహిత మహాయాగం ఆహ్వాన పత్రికను ఆధ్యాత్మిక వెంకటేశ వైభవం సమస్త శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ శాంతినగర్ కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్‌లకు అందించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ 108 హోమ కుండాలతో సుదర్శన సహిత లక్ష్మీ నరసింహ మహా యాగం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. మహా యాగానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## విద్యా వారోత్సవాలు

ప్రజాపక్షం/హాలియా: పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం విద్యా వారోత్సవాల కార్యక్రమా న్ని ఆయన ప్రారంభించారు. దీనిలో భాగంగానే కస్తూరిబా గాంధీ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, కమిషనర్ రవీందర్ రెడ్డి, ఎంఈఓ సీనయ్య పాల్గొన్నారు.



# సోమన్నకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం- నాయకుల సన్మానం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత అంబటి సోమన్నకు మిర్యాలగూడలో ఘన స్వాగతం లభించింది. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం మేడే వేడుకల సందర్భంగా ఇటీవల ఈ పురస్కారాన్ని అందించింది. ఈ సందర్భంగా పట్టణంలోని కార్యాలయంలో మద్దతుదారులు, కార్మిక నాయకులు సోమన్నను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ దేశ ప్రధాని పదవిని సైతం అలంకరించిన గొప్ప చరిత్ర ఐఎన్‌టీయూసీ సంఘం నాయకులకు ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పక్షపాతిగా వ్యవహరిస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్మికులకు అండగా ఉంటున్నామన్నారు. తనకు పురస్కారం అందడంలో కృషి చేసిన ఎంపీకి, జిల్లాలోని ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరికె వెంకటేశ్వర్లు, నాగేందర్‌సింగ్, విజయ్, వెంకటేష్‌గౌడ్‌తోపాటు పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జనగణనకు సహకరించాలి



ప్రజాపక్షం/హాలియా: జన గణన కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి అన్నారు.జనగణనలో భాగంగా హాలియాలో మే 11 నుంచి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించే ఈకార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి తమ వివరాలు తెలియజేయాలని చెప్పారు. దీనిలో భాగంగా సోమవారం ప్రారంభమైన ఈకార్యక్రమాల్లో హాలియాలోని పలు ప్రాంతాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తిరుగుతూ వివరాలు సేకరిస్తారని వారికి ప్రజలు సహకరించి తమ వివరాలు పొందుపరచుకోవాలని తెలిపారు. ఇందులో వ్యవసాయం, పట్టణ ప్రగతి, పంటల ప్రణాళిక, భూములకు సరైన నీటి అవసరాలు పట్టణాలలో మౌలిక వసతులు, మెరుగైన ఆరోగ్య సదుపాయం, ఆధునిక విద్య సదుపాయాలు తోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందుతాయి కాబట్టి వివరాలను ఎన్యుమరేటర్లకు పూర్తిగా వివరించి తెలపాలన్నారు. జనగణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పేద కులస్థులకు సంక్షేమ ఫలాలు అందించాలి- రాజు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అర్హులైన పేద కులస్థులందరికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర బట్రాజు సంక్షేమ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సరికొండ రుషికేశ్వర్‌రాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర బట్రాజు కో ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ చక్రహరి బాలరాజును హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కులస్థులు, మహిళలు, యువతకు ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే పథకాలన్ని వర్తింప చేయాలని అన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇంట్లు కేటాయించాలన్నారు. ఆయన వెంట యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరాపటి నరసింహారాజు ఉన్నారు.

## నేడు హనుమాన్ జయంతి ఉత్సవాలు

ప్రజాపక్షం/నడిగూడెం: మండల కేంద్రంలో ఉన్నటువంటి వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటి చైర్మన్ పందిరి వెంకటరెడ్డి తెలిపారు. వీరాంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి నాడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళ దశమి నాడు హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు తీర్థప్రసాద వితరణ, అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు, స్థానికుల సౌకర్యార్థం అన్ని సదుపాయలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, ఆలయ ప్రధాన కార్యదర్శి మేలక వీరబాబు, గడ్డం మల్లేష్‌యాదవ్, కాసాని వెంకన్న, బొనగిరి ఉపేందర్, చిల్లంచర్ల సత్యనారాయణ, విజయరామారావు, రామిరెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.



## పోస్టాఫీస్ స్థలంలో భవన నిర్మాణం చేపట్టాలి

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ మున్సిపాలిటి పరిధిలోని పాత పోస్ట్ ఆఫీస్ స్థలంలో కొత్త పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణం చేపట్టాలని పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణ సాధన కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ స్థలంలో పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. విజ్ఞాపన పత్రం అందజేసిన వారిలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, సాధన కమిటి కన్వీనర్ గంధం బంగారు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణరెడ్డి, సాధన కమిటి సభ్యులు రాయపూడి చిన్ని, ముత్తవరపు రామారావు, బసవయ్య, సరోజ పాల్గొన్నారు.





## జలసంచయ్- జన్ భాగీదారి కళాజాత యాత్ర ప్రారంభం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నీటి ఎద్దడిని నివారించేందుకు, భూగర్భజల వనరులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన జల సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి, తాగునీటికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు వర్షపునీటిని ఒడిసి పట్టడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జల సంరక్షణ చర్యలపై కళాకారులు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం సమన్వయంతో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవీ పీడీ వై.శేఖర్‌రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీడీ క్లస్టర్ అధికారుల, టీఏలు, ప్లాంటేషన్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ స్థాయి శిక్షణ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అన్ని రకాల సామాజిక, సాంస్కృతిక నైపుణ్యాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, దామరచర్ల బొత్తలపాలెం మోడల్ స్కూల్‌లో వేసవి ప్రత్యేక శిబిరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, అది వారి వృత్తిపరమైన ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. స్మార్ట్ క్లాస్ రూమ్‌ల ద్వారా ఆధునిక పద్ధతుల్లో బోధన అందుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వదులుకోవద్దని సూచించారు. 15రోజుల పాటు సాగే ఈ శిక్షణను అత్యుత్తమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మండలంలోని తడకమళ్ల గ్రామంలో 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు 36 సంవత్సరాల తరువాత సోమవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోని కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు పలుకరించుకోని తమ కష్టసుఖాలను అడిగి తెలుసుకోని గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రారెడ్డి, వెంకటేశం, అచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, పరమేశం, పూర్వ విద్యార్థులు వెంకన్న, అంజయ్య, నాగమణి, ప్రభాకర్, సలీం, వినోద్, సైదులు, జ్యోతి, శారద, మోహన్, పద్మ, సావిత్రి, రేణుక, భాగ్యలక్ష్మీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.






## నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ పిలుపునిచ్చారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి వర్షపు నీటి చుక్కను సంరక్షించుకోవాలని అన్నారు. జల్ సంచయ్ జన బాగిదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం నీటి సంరక్షణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కార్యక్రమంలో జెండా ఊపి ప్రారంభించారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రాముడు గ్గారెడ్డి, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడివో డానియల్, డిఆర్డిఏ అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

## బండి కుమారుడిని శిక్షించాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపైన కేసు నమోదు అయ్యి మూడు రోజులు అవుతున్నా అరెస్టు చేయకుండా రాష్ట్ర హోంశాఖ మంత్రి, సిఎం రేవంత్‌రెడ్డి పోలీసు వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని కేసును నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమారుడుపై పోక్సో కేసు నమోదైన నిందితుడిని అరెస్టు చేయాల్సి ఉన్నా నిందితున్ని కాపాడేందుకు సిఎం రేవంత్‌రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు కనబడుతుందని ఆయన ఆరోపించారు. బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ బాధితుల పక్షాన అండగా ఉంటుందని ఆయన అన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**ప్రజాపక్షం/రామన్నపేట :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు మౌలిక వసరుల సదుపాయాన్ని పెంపొందించుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. రూసా నిధులతో నిర్మించబడిన వెహికల్ షెడ్డుతో పాటు ప్రధాన రోడ్డు నుండి కళాశాల భవనం వరకు వేసిన సిసి రోడ్డును కూడా కళాశాల ప్రధానాచార్యులు అచార్య రాహత్ ఖానం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఇంచార్జ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, సభ్యులు డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ జె.నరేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్నబాబు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, పరిపాలనాధికారి జి.కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ రత్న మంజుల పాల్గొన్నారు.



# పారదర్శకంగా గృహ గణన ప్రక్రియ

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

ప్రజాపక్షం/మోటకొండూర్ : గృహ గణన పారదర్శకంగా జరగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆయన సోమవారం జనగణన 2027 మొదటి దశ గృహగణన (హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్) కార్యక్రమంలో భాగంగా సోమవారం మోటకొండూరు మండలంలోని దిలావర్పూర్‌లో సూపర్వైజర్, ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న గృహగణన ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఎల్‌బి (House Listing Block) సరిహద్దుల నిర్ధారణ, ఇంటింటి సమాచారం సేకరణ, మ్యాపుల ఆధారంగా ఫీల్ వెరిఫికేషన్ తదితర అంశాలపై అధికారులకు, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. గృహగణనలో ఎలాంటి ఇళ్ల మిన హాయింపు, డూప్లికేషన్ లేదా ఓవర్ల్యాపింగ్ జరగకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి,



ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సరైన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. గృహగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తిచేయడం ద్వారా భవిష్యత్ ప్రణాళికలు మరియు సంక్షేమ పథకాల అమలుకు ఉపయోగకరమైన సమాచారం అందుతుందని పేర్కొన్నారు. అలాగే స్థానిక ప్రజలు కూడా జనగణన సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తరుగు పేరిట నిలువునా దోపిడీ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఎన్నో ప్రాయాసల కోర్చి వరి పండించిన రైతులు కొనుగోళ్ల విషయంలో తీవ్ర కష్టాల్లో ఉన్నారని తరుగు పేరిట నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పోరాటం తప్పదని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని రేవనపల్లి, గౌస్ కొండ, భీమనపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ప్యాడి సెంటర్లో వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు తూకం చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రజా ప్రతినిధులు బస్తాకు కి.41.5 గ్రా నిర్ణయించినప్పటికీ అదనంగా తరుగు పేరిట అదనంగా అర కిలో ధాన్యం కాంట వేస్తూ రైతుల కష్టాన్ని రైస్ మిల్లులు యాజమాన్యాలు దోచుకుంటున్నారని ఆరోపించారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. సివిల్ సప్లై అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా మొండి వైఖరి చూపిస్తున్నారని అన్నారు. లారీల సమస్యతో పాటు రైస్ మిల్లుల యాజమాన్యం వైఖరిని తప్పుబట్టారు. మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, 5వ కౌన్సిలర్ బాత్క లింగస్వామి, దంతూరు మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలం గౌడ్ ఉన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం

**పిఏసీఎస్ సెంటర్‌లో పేరుకుపోయిన ధాన్యం తరుగు పేరుతో దోపిడీ చేస్తే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం కల్లూరి హెచ్చరిక**

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** 'చేతిలో చిల్లిగవ్వ పెట్టకుండా పనులు ఎలా మొదలుపెడతారు? మమ్మల్ని రోడ్డున పడేస్తారా?' అంటూ గంధమల్ల రిజర్వాయర్ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామాన్ని సందర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిని రిజర్వాయర్ భూ నిర్వాసితులు కలిసి తమ మనోవేదనను వెలిబుచ్చారు.80 ఎకరాలకే పరిహారమా..? రిజర్వాయర్ కింద వేల ఎకరాలు సేకరిస్తుండగా, కేవలం 80 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించి పనులు ప్రారంభించడంపై నిర్వాసితులు మండిపడ్డారు. మిగిలిన బాధితులు పరిహారం గురించి అధికారులను అడిగితే పట్టించుకోవడం లేదని, తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడాలని రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం గంధమల్ల లోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరి రామచంద్రారెడ్డి పరిశీలించారు. ధాన్యం కేంద్రం ప్రారంభించి పది రోజులు గడుస్తున్నా, కేవలం మూడు లారీల ధాన్యం మాత్రమే తరలించడంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 'చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో రైతులను ముంచుతోందని, అకాల వర్షాలు తరుముకొస్తున్నా ధాన్యం తరలించకపోవడం దారుణం' అని ధ్వజమెత్తారు. లారీల కొరతతో కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రంలోనే పేరుకుపోయిందని అన్నారు. రైతుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'రైతు కంటనీరు పెడితే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని,వెంటనే ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేయకపోతే, బాధితులతో కలిసి కలెక్టరేట్ను దిగ్బంధిస్తాం'అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బద్దు నాయక్, రామచంద్రం, మోతిరాం నాయక్, మండల నాయకులు, శాగర్ల పరమేష్ యాదవ్, భూక్య రవీందర్ నాయక్, పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, రహమత్ షరీఫ్, రాజేష్ నాయక్, ఒర్సు భిక్షపతి, జెళ్ల వెంకటేష్, బాల్ రాజ్ గౌడ్, గ్రామ రైతులు, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకే ఇసుక సరఫరా

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** నిబంధనల మేరకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని తహశీల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న నూతన ఇసుక పాలసీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సాధారణ గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు రూపొందించిందని చెప్పారు. ఒక్క ట్రాక్టర్ ఇసుక కేవలం రూ.100 చెల్లించి పొందవచ్చని అందుకుగాను ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా తమ మొబైల్ నంబర్‌తో ముందస్తుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఒక్క ట్రాక్టర్‌కు రోజుకు గరిష్టంగా 2 ట్రిప్పుల ఇసుకకు మాత్రమే అనుమతి ఇస్తామని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి మరుసటి రోజు ఉదయం వరకు ఇసుక రీచ్‌ల వద్ద వాహనాల రాకపోకాలను పూర్తిగా నిషేధించామని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని, డ్రైవర్లపై బైండోవర్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పారదర్శకంగా కాంటాలు నిర్వహించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో రైతులకు జరుగుతున్న అన్యాయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా చేపడం జరుగుతుందని తెలిపారు. ఈధర్నా కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నేతన్న కు ఆరోగ్య భద్రతా కార్యక్రమం మండల వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిది. ఈ మెగా వైద్య శిబిరంలో నేతన్నలకు కిడ్నీ పరీక్షలు, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు, షుగర్, బిపి పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. మెగా హెల్త్ క్యాంపులో సుమారు 150 మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు దేవసబోయిన అయిలయ్య, అలంశెట్టి మహేష్, కాశీ మంజుల, చిందం ప్రకాష్, వైద్య బృందం, నేతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్పెషల్ క్యాంప్‌తో విద్యార్థులకు వినోదం విజ్ఞానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సమ్మర్ స్పెషల్ క్యాంపులతో విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుందని 8, 13వ వార్డు కౌన్సిలర్లు దేవరాయ కుమార్ సూరేపల్లి రాధిక రమేష్‌లు అన్నారు. సోమవారం పోచంపల్లి మోడల్ స్కూల్‌లో సమ్మర్ స్పెషల్ క్యాంప్, పలు అభివృద్ధి కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మోడల్ స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జెల్ల వెంకటలక్ష్మి ప్రధాన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్నటువంటి కోర్సులు వేదిక్ మ్యాథ్స్, యోగ, వివిధ రకాలైన క్రీడాంశాలు, డ్యాన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మొదలైన అంశాలలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ విక్రముల్ల పీఈటీ మ్యాథ్స్ శివరాం, ఫిజికల్ డైరెక్టర్ కరుణాకర్ కంప్యూటర్ ఆపరేటర్ రామ్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## బిక్కుమల్ల గ్రామ పంచాయతీ పరిశీలన

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలోని బిక్కుమల్ల గ్రామ పంచాయితీని మండల అభివృద్ధి అధికారిణి సునీత సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఇజిఎస్, ఫీచర్ ఛానల్, నర్సరీ పనులను పరిశీలించిన అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. మగ్గాలు నడుపుతూ జీవనం సాగిస్తున్న 40 మంది కుటుంబాలకు సామాజిక మరుగుదొడ్లు కావాలని ఇటీవల పిడి, డిఆర్‌డిఏకు వినతి ఇవ్వడంతో అవి పరిశీలించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామసహాయం మమత అనుపమ్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఉమేష్ పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

**ప్రజాపక్షం/నల్లగొండ(కేతపల్లి):** బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.సోమవారం కోర్లపాడ్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ముఖ్యంగా కంటైనర్ లారీలు,లోడ్ వాహనాలు, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వాహన పత్రాలు, పశువుల రవాణా అనుమతులు, డ్రైవర్ల వివరాలను పరిశీలించాలన్నారు.అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల రవాణాలో జంతు సంరక్షణ చట్టాలు పాటించాలని, సామర్థ్యానికి మించి పశువులను ఎక్కించరాదని,తాగునీరు,ఆహారం అందించాలని సూచించారు.అనుమతి పత్రాలు,కొనుగోలు రసీదులు, వెటర్నరీ ధృవపత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద సంఘటనలు గమనిస్తే డయల్100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై ఐటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీలో డిఎస్‌పి శివరాం రెడ్డి,సీఐ హరిబాబు,ఎస్‌ఐలు సతీష్,సైదులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన విద్యా వారోత్సవాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నైపుణ్యాల నిర్మాణం అవకాశాల సృష్టిభవిష్యత్తు సాధికారత అనే నినాదంతో విద్యా వారోత్సవాలు ప్రారంభమయ్యాయని ఎన్‌జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, సోమవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ప్రజాపాలన విద్యా వారోత్సవాలు ప్రారంభించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 11 నుండి 17 వరకు వారం రోజుల పాటు విద్యా వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి కుమార్,అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ అంతటి శ్రీనివాసులు, పరీక్షల నియంత్రణాధికారి డి.మునిస్వామి,వెల్దండి శ్రీధర్ పాల్గొన్నారు.

## వడదెబ్బపై అవగాహన

**ప్రజాపక్షం/నూతనకల్ :** వడదెబ్బపై మండలంలోని ఎర్రపహాడ్, పెదనెమిల గ్రామంలో ఉన్న ఐకెపి కేంద్రాల వద్ద రైతులకు, హమాలీలకు, ఉపాధి హామీ కూలీలకు సోమవారం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఉదయం 11 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తరువాత పనులకు వెళ్లాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, 60 సంవత్సరాలకు పైబడిన వారు, దీర్ఘకాలిక రుగ్మతులతో బాధపడుతున్న వారు తగు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ చరణ్ నాయక్, ఎంఎల్‌హెచ్‌పి సుమాంజలి, హెచ్‌ఓలు కళావతి, వెంకన్న, ఏఎన్‌ఎంలు జయమ్మ, ఉమారాణి పాల్గొన్నారు.

# టిజి ఐసెట్‌కు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎంబీఏ,ఎంసీఏ కోర్సులలో అడ్మిషన్ కోసం నిర్వహించే ఐసెట్ ను రెండవ పర్యాయం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఆచార్య అలువాల రవి తెలిపారు. సోమవారం ఎంజియు లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13,14వ తారీకుల్లో మూడు విడతల్లో నిర్వహించనున్న టీజీ ఐసెట్ కు 56223 ఉంది విద్యార్థుల్లో 30308 మంది మహిళలు 25915 మంది పురుషులు, దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మే 13న మొదటి స్పెషల్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు, రెండవ స్పెషల్ మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు, 14 మే మొదటి సెషన్ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. దివ్యాంగులు ఉర్దూ విద్యార్థులకు మే 13 మధ్యాహ్నం 2వ సెషన్లో పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష మొత్తం తెలంగాణ వ్యాప్తంగా 16 రీజినల్ సెంటర్లలో, 69 పరీక్షా కేంద్రాలలో 100 పరిశీలకులతో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మొదటి సెషన్ విద్యార్థులు ఉదయం 8:30 నుండి, రెండవ సెషన్ ఒకటిన్నర నుండి పరీక్ష హాలు లోకి అనుమతిస్తారని మొదటి సెషన్ విద్యార్థులు 9:45 నిమిషాల తర్వాత ,రెండవ సెషన్ విద్యార్థులకు 1:45 నిమిషాల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని వివరించారు.టీజీ ఐసెట్ రెండవ పర్యాయం నిర్వహిస్తున్న దృష్ట్యా మరింత బాధ్యతగా పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.



## బండి భగీరథను అరెస్ట్ చేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** మైనర్ బాలికను లైంగిక వేధింపులను గురి చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీర్ప నమోదైన పోక్సో కేసులో వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురి చేసిన పోక్సో కేసు నిందితుడు బండి భగీరథపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, పోక్సో వంటి కేసు నమోదై రోజులు గడుస్తున్నా నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవ రెడ్డి,సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్,పులిపలుపు ల వీర స్వామి,అంబటి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం,వేమవరం సుధీర్ బాబు,ఎండి అమీర్ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే పురస్కారం



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొమ్మిడి మైతిలి ఇటీవల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. ఈసందర్భంగా బొమ్మిడి మైథిలికిక సోమవారం రవీంద్రభారతిలో బిసిటిఎ తెలంగాణ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపులే ప్రతిభా పురష్కారం ప్రధానం చేశారు. అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు డర్ర ఉపేందర్‌ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ఎంపి మల్లు రవి పాల్గొన్నారు.

# యాదాద్రి కొండపై వర్తక సంఘం గుత్తాధిపత్యం నశించాలి

**పాతగుట్ట చౌరస్తాలో భారీ సంతకాల సేకరణ**



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదాద్రి పుణ్యక్షేత్రం కొండపైన కొనసాగుతున్న వర్తక సంఘం ఆగడాలకు వ్యతిరేకంగా 'యాదాద్రి పరిరక్షణ కమిటీ' ఆధ్వర్యంలో నిరసన గళం విప్పారు. పాతగుట్ట చౌరస్తా వేదికగా వర్తక సంఘాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొండపైన వ్యాపారాల పేరుతో భారీ స్థాయిలో ఆర్థిక దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. గత కొన్నేళ్లుగా 114 షాపుల యజమానులు ఆ స్థలాలను తమ సొంత ఆస్తిలాగా భావిస్తున్నారని, కొత్తవారికి లేదా నిరుద్యోగులకు ఎలాంటి అవకాశం లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గత కొన్నేళ్లుగా బహిరంగ టెండర్లు నిర్వహించకుండా పాతవారే ఎలా కొనసాగుతున్నారు? గతంలో కేవలం 14గా ఉన్న షాపుల సంఖ్య, ప్రస్తుతం 114కు ఎలా చేరింది? ఈ షాపులను ఏ ప్రాతిపదికన కేటాయించారు? ఆ 114 మంది లబ్ధిదారుల పూర్తి వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలి.స్థానిక ప్రజలు ఈ సంతకాల సేకరణలో పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు. సేకరించిన సంతకాల ప్రతులను త్వరలోనే దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు మరియు ప్రభుత్వ పెద్దలకు సమర్పించి, న్యాయం జరిగే వరకు పోరాడుతామని కమిటీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు, సుడుగు జీవన్ రెడ్డి, పల్లపు బాలయ్య, దేవపూజ అశోక్, దండబోయిన వీరేష్, బండ రామస్వామి, గ్యాదపాక బాల్ నర్సింహా, మాటూరి బాలయ్య, బుగ్గా ఆంజనేయులు, పబ్బల ఉప్పలయ్య, మిరియాల క్రిష్ణ, కల్వకొలను సతీష్, కోనె సంజీవ, బండి అనిల్, గోపగాని ప్రసాద్, కర్రే ప్రవీణ్, మందోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షితకు రాష్ట్ర స్థాయి అభినందనలు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల టాపర్‌గా నిలిచిన ప్రభుత్వ జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల విద్యార్థిని గుండమల్ల అక్షిత 569 మార్కులతో ప్రతిభ కనబర్చినది హైదరాబాదు, రవీంద్రభారతిలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ (బీసీటీఏ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కే.కృష్ణుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభా పురస్కారాలు 2026 కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్సీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మండల స్థాయి టాపర్లకు, ప్రధానోపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆత్మీయ సన్మానాలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థిని గుండమల్ల అక్షిత తల్లిదండ్రులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను మండల విద్యాశాఖ అధికారి సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు సెల్ఫోన్లకు అలవాటు పడకుండా వారి మేధాశక్తిని పెంపొందించడానికి వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ప్రేమజ్యోతి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు నేటి నుండి ఈనెల 25 వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి 12 గంటల వరకూ నిర్వహించబడతాయన్నారు.

# యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలలో ప్రాతిపదికన కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.సిపిఐఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లా మంత్రులు రబీ సీజన్ ధాన్య సేకరణ పై ఇంతవరకు సమీక్ష జరుపకపోవడం దారుణం అన్నారు.ఇకనైనా జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించి 15 రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగాన్ని సమీకరించి ఎక్కడికక్కడ నిర్బంధిస్తామని హెచ్చరించారు.జిల్లాలో 459 కొనుగోలు కేంద్రాలలో సుమారు 6 లక్షల 50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల దాన్యమును కొనుగోలు చేయాలని నిర్ణయించారు.కానీ ఇప్పటి వరకు సగం కూడా కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారీ ఐలయ్య,పాలడుగు నాగార్జున, డబ్బికార్ మల్లేష్, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, సయ్యద్ హాషం, వి వెంకటేశ్వర్లు, పి నర్సిరెడ్డి, గంజి మురళి,మల్లం మహేష్ పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మైనర్ బాలికను వేధిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కుమారుడు భగీరథ్‌పై ప్రభుత్వం పోక్సో కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. బాధిత బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ప్రభుత్వం, పోలీసులు స్పందించక పోవడమేంటని ప్రశ్నించారు. మహిళల, బాలికల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామన్న ప్రభుత్వం కేంద్ర మంత్రి కుమారుడిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

## అధికారులు నిర్లక్ష్యం వీడాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నియోజకవర్గ గృహ నిర్మాణ పనుల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పొంది ఇప్పటివరకు పనులను ప్రారంభించని వారిపై నివేదిక ఇవ్వాలన్నారు. అట్టి ఇళ్లను రద్దు చేసి గూడు లేని పేదలకు రీ అలాట్ చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను రైతులకు, లబ్ధిదారులకు సకాలంలో అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఉన్నారు.

## వేసవి దాహం తీర్చేందుకే చలివేంద్రాలు

ప్రజాపక్షం/హాలియా: హాలియాకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బాటసారుల దాహం తీర్చేందుకే ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం హాలియా లోని సాగర్ రోడ్డు ప్రాంతం,పేరూరు రోడ్డు,హాలియా మున్సిపాలిటీ ప్రాంతంలో చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ బొంగరాల ఏసు రాజు తదితరులు పాల్గొన్నారు.

## తొలి దశ జనగణన ప్రారంభం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మండలంలో జనగణన 2027లో భాగంగా తొలి దశ గృహ వివరాల సేకరణ సోమవారం ప్రారంభించినట్లు అడిషనల్ చార్జ్ ఆఫీసర్ పసునూరి ప్రభాకర్ తెలిపారు. తమకు కేటాయించిన 4 ఎన్యుమరేటర్స్‌తో కలిసి గృహాల వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేసి బ్లాక్‌ను గుర్తించినట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా 54 మంది ఎన్యుమరేటర్స్ 9 మంది సూపర్వైజర్స్ జనగణలో పాల్గొంటారని వెల్లడించారు. వివరాల నమోదుకు వచ్చిన ఆఫీసర్లతో సరియైన వివరాలు దగ్గర ఉంచుకోవాలని జనగణన పూర్తికి సహకరించాలని కోరారు. ఏ ఎస్ ఓ శ్రావణి తో కలిసి ఆయన పర్యవేక్షించారు.

# విద్యతోనే సమాజ మార్పు సాధ్యం

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం**



ప్రజాపక్షం/నకిరేకల్ : విద్య వల్లనే సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యమని, ఉన్నత విద్యావంతులే సమాజానికి మార్గనిర్దేశకులని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్యావారోత్సవాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.విద్యా రంగం సత్వర పురోగతిని లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత విద్యాసంస్థల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యావారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ వారోత్సవాల్లో పలు కీలక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోనుందని, కళాశాలల పాలకవర్గాలు చేసే అభివృద్ధి ప్రతిపాదనలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బెల్లి యాదయ్య అధ్యక్షత వహించగా,వైస్ ప్రిన్సిపాల్ నాగు అనుసంధానకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులా మాధవ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, గోల్డ్ మెడల్ దాత నోముల గోవిందరాజులు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన అజామ్ ఖాన్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరు చేయించి, బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు యాసారపు వెంకన్న ఫన్నాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## జనగణన గృహాల లెక్కింపును పర్యవేక్షించాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియను ఈ నెలాఖరుకు 90 పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ ఆదేశించారు.ఇదే విషయమై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా వెనుకబడిపోయిన మండలాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.నెలాఖరులోపు మ్యాపింగ్ వేగవంతం చేసి 90 పూర్తి చేయాలన్నారు.

**జనగణన గృహాల లెక్కింపును పర్యవేక్షించాలి: కలెక్టర్ చంద్రశేఖర్**

జనగణనలో భాగంగా సోమవారం నుంచి నిర్వహించే గృహాల లెక్కింపు కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇండ్లను సరిగా పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు.ప్రజావాణిలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ తర్వాతే లాగిన్‌కు పంపాలని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. జూన్ 2 రాష్ట్రావతరణ దినోత్సవానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలన్నారు. జూన్ 1 నుంచి సిబ్బందికి ఏఐ శిక్షణ ఇస్తామన్నారు.సోమవారం ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 46, ఇతర శాఖలకు 40 చొప్పున మొత్తం 86 దరఖాస్తులు వచ్చాయి. సమీక్షలో జడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల రవాణాకు అన్ని అనుమతులు ఉండాలి



ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : రైతులు వ్యవసాయ అవసరాల కోసం సంతల నుండి కొనుగోలు చేసే పశువుల రవాణాకు అన్ని అనుమతులు ఉండాలని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. పశువుల రవాణా చేస్తున్న వాహనాలను సూర్యాపేట రూరల్ పోలీసులు పట్టుబడి చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రైతులకు, పశువులు రవాణా చేస్తున్న వారికి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. పశువులను రవాణా చేయడానికి అన్ని అనుమతులు కలిగి ఉండాలన్నారు. రైతులు సంతలో పశువులను కొంటే సంబంధిత సంత అధికారుల నుండి రశీదులు తీసుకోవాలని, పశువుల డాక్టర్ చేత రవాణా సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. అనుమతులు లేకుండా పశువులను రవాణా చేస్తే చట్టప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. సర్కిల్ పరిధిలో పశువుల అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఉంచామన్నారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం సంతల నుండి పశువులను కొనుగోలు చేసే రైతులు సంత నిర్వహణ అధికారుల నుండి అన్ని రకాల అనుమతి పత్రాలు పొందాలని సూచించారు.

## రాజీనామా చేయాలి



ప్రజాపక్షం/భువనగిరి : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసును ఎటువంటి రాజకీయ వత్తిళ్లకు లొగ్గకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, కుమారుడి ఘటనపై బాధ్యత వహిస్తూ బండి సంజయ్ ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి అధ్వర్యంలో మోత్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు పైన నమోదైన పోక్సో కేసును ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిట్టా గౌతం, నాయకులు నరసింహ, నాగేష్, ధనంజనేయులు పాల్గొన్నారు.



## జనగణన తొలి దశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఈనెల 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించే జనగణన కార్యక్రమానికి పట్టణ ప్రజలు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్రకోరారు. జనగణ న తొలి ద శ కార్యక్రమంలో భాగంగా ఇండ్ల జాబితా, ఇండ్ల గణన కార్యక్రమం సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇండ్ల గుర్తింపు, గృహాలకు క్రమ సంఖ్యలు కేటాయింపు, డోర్ నంబరింగ్ ఎన్యూమరేషన్ కార్యక్రమాలను ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా డివిజన్ 20,21,22 ప్రాంతాలలో జరుగుతున్న హెచ్ఎల్‌బి డోర్ నంబరింగ్ ఎన్యూమరేషన్ పనులను పరిశీలించారు. మే11నుండి జూన్ 9 వరకు నిర్వహించబడే జనగణన కార్యక్రమానికి పట్టణ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి,టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్ అఖీఫ్ ఉర్ రెహ్మాన్, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనకు మేడే స్ఫూర్తి



ప్రజాపక్షం/మునుగోడు :కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం కార్మికులకు అండగా కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు, యువత కూడా ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు సురిగి చలపతి పిలుపునిచ్చారు.ఎలగలగూడెం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 141వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగాచలపతి ఎర్రజెండాను ఆవిష్కరించి మేడే అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ పోరాట చరిత్రలో మేడేకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేడే స్ఫూర్తిని ప్రతి కార్మికుడు కొనసాగించాలని అన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు ఈదులకంటి కైలాస్, గ్రామ శాఖ కార్యదర్శి తీర్పురి కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రం పరిశీలన

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులను తేమ పేరుతో, మాచర్ రావడం లేదని 16 రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకపోవడం దారుణమని ప్రభుత్వ వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు, తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాల్గురి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్ పాల్గొన్నారు.

